నీ వాక్యము నన్ను బ్రతికించియున్నది. కీర్తనలు 119:50
నీ వాక్యములు వెల్లడిఅగుట తోడనే వెలుగు కలుగును. కీర్తనలు 119:130

# వాక్యపు వెలుగు

## హోలిస్పిరిట్ పవర్ మినిస్ట్రీస్, రేణిగుంట

## యెహోవాకు క్షమించుటకు మనస్సు లేకపోయెను

**మూలవాక్యము:-2 రాజులు 24:4** అతడు (మనష్షే) నిరపరాధుల రక్తముతో యెరూషలేమును నింపినందున అది క్షమించుటకు యెహోవాకు మనస్సు లేకపోయెను.

**మత్త 27:4** (ఇస్కరియోతు యూదా) నేను నిరపరాధరక్తమును అప్పగించి పాపము చేసితినని చెప్పెను. వారు దానితో మాకేమి? నీవే చూచుకొనుమని చెప్పగా.

మనము ఏమి చేయాలన్నా మనస్కరించాలి. కొన్ని మనుష్యులముగా మనము మనస్సును చంపుకొని, మనస్సాక్షిని చంపుకొని చేసేస్తుంటాము కాని దేవుడు అలా కాదు ఆయన పరిశుద్ధుడు, న్యాయవంతుడు ఆయనలో ఏ చెడుతనము లేదు ఆయన నీతి న్యాయములను అనుసరించి ప్రవర్తించే దేవుడు. ఆయన దీనుల యెడల ఎంత ప్రేమ కనుపరుస్తాడో, దుర్మార్గుల పట్ల అంతే కఠినముగా ఉంటాడు.

యెహోవా దేవుడు పరిశుద్ధుడు. మనలను పరిశుద్ధంగా ఉండమన్నారు.

**కీర్తన 86:5** ప్రభువా, నీవు దయాళుడవు క్షమించుటకు సిద్ధమైన మనస్సుగలవాడవు. నీకు మొఱ్ఱపెట్టు వారందరియెడల కృపాతిశయము గల వాడవు.

యెహోవా దేవుడు క్షమియించే దేవుడు. మనలను క్షమియించమన్నాడు. కాని ఒక్క విషయంలోనే యెహోవా దేవునికి క్షమించటానికి మనస్సు ఉండదు.

**పాపాలు 2 రకాలు**

1. మరణకరము కాని పాపము(1యోహాను 5:17) 2. మరణకరమైన పాపము

అవి 1. తెలియక చేసే పాపం (By ignorance) కావచ్చు.

2. తెలిసి తెలిసీ చేసే పాపం (By intention) కావచ్చు (with motive).

సంఖ్యా 15:25లో తెలియకయే దాని చేసెను గనుక క్షమింపబడును.

ఈ నాటి న్యాయాధిపతులు తెలియక చేసిన తప్పులకు చిన్న శిక్షతో, హెచ్చరిక లేక జరిమాన వేసి వదిలిపెడతారు. ఉద్దేశ్యపూర్వకంగా చేసిన వాటికి కఠిన శిక్ష వేస్తారు. అంటే క్షమాపణ లేదు అని అర్థం.

**దేవుడు ఇశ్రాయేలీయులకు ఇచ్చిన ఆజ్ఞలు:**

**1.నిరపరాధినైనను నీతిమంతునినైనను చంపకూడదు:**

**నిర్గమ 23:7** అబద్ధమునకు దూరముగానుండుము; నిరపరాధినైనను నీతిమంతునినైనను చంపకూడదు; నేను దుష్టుని నిర్దోషినిగా ఎంచను.

**2.నిర్దోషియొక్క ప్రాణము తీయకుండవలెను:**

**ద్వితీ 19:10** ప్రాణము తీసిన దోషము నీమీద మోపబడకుండునట్లు నీ దేవుడైన యెహోవా నీకు స్వాస్థ్యముగా ఇచ్చుచున్ననీ దేశమున నిర్దోషియొక్క ప్రాణము తీయకుండవలెను.

**3.నిర్దోషికి ప్రాణహాని చేయుటకు లంచము పుచ్చుకొనకూడదు:**

**ద్వితీ 27:25** నిర్దోషికి ప్రాణహాని చేయుటకు లంచము పుచ్చుకొనువాడు శాపగ్రస్తుడని చెప్పగా ప్రజలందరు- ఆమేన్ అనవలెను.

**4.నిరపరాధిని చెరుపుటకై లంచము పుచ్చుకొనకూడదు:**

**కీర్త 15:5** తన ద్రవ్యము వడ్డికియ్యడు నిరపరాధిని చెరుపుటకై లంచము పుచ్చుకొనడు ఈ ప్రకారము చేయువాడు ఎన్నడును కదల్చబడడు.

**దావీదు ఊరియాను(నీతిమంతుడు) చంపినందుకు దావీదుకు శిక్ష**

ఊరియా నీతిమంతుడని ఏలాగు తెలుస్తుంది.

**(2సమూయేలు 11వ అధ్యాయము పూర్తిగా చదవండి)**

**ఊరియా చెప్పిన మాట: 2సమూ 11: 11**

**ఊరియా**- మందసమును ఇశ్రాయేలు వారును యూదావారును గుడారములలో నివసించుచుండగను, నాయధిపతియగు యోవాబును నా యేలినవాడవగు నీ సేవకులను బయట దండులో నుండగను, బోజనపానములు చేయుటకును నా భార్యయొద్ద పరుండుటకును నేను ఇంటికిపోదునా? నీ తోడు నీ ప్రాణముతోడు **నేనాలాగు చేయువాడను కానని** దావీదుతో అనెను.

ఇలాంటి నీతిమంతుని చంపి పాపము చేసినందుకు మహారాజు, ప్రవక్త, యాజకుడు, మూలపురుషుడని దావీదును విడిచిపెట్టక యెహోవా శిక్షించారు.

**నిరపరాధులను నీతిమంతులను చంపిన వారికి శిక్ష తప్పనిసరి:**

యెహోవా దేవుడు దావీదు ఊరియాను చంపించిన విషయములో ఊరక ఉండలేదు. 2సమూ 11:27 లో అయితే దావీదు చేసినది యెహోవా దృష్టికి దుష్కార్యముగా ఉండెను. అని వ్రాయబడి ఉంది.

దావీదుకు శిక్ష:- 2సమూ 12:10-15

1. నీ యింటివారికి సదాకాలము యుద్ధము.
2. నీ యింటివారి మూలముననే నేను నీకు అపాయము పుట్టింతును.
3. నీవు చూచుచుండగా నేను నీ భార్యలను తీసి నీ చేరువవాని కప్పగించెదను.
4. నీకు పుట్టిన బిడ్డ నిశ్చయముగా చచ్చును.

ఇవి అన్నిమెదలుకాక ముందే దావీదు జరిగిన తప్పిదంలో తన వంతు ఏమి చేయాలో అది సరిచేసుకున్నాడు. దావీదు దేవునిని క్షమాపణ అడిగాడు. 51వ దావీదు కీర్తన చదవండి. బత్షెబను వివాహము చేసుకున్నాడు. పుట్టినకుమారున్ని బాగా చూసుకున్నాడు. మహరాజుగా చేసాడు. బంగారము, వెండి, మ్రానులు అన్ని సమకూర్చి మందిరము కట్టమన్నాడు.

అనుభవపూర్వకముగా దేవుని ఆజ్ఞలను నేర్చుకున్న దావీదు తన జీవితంలో ఈ విషయంలో ఖచ్చితంగా ఉన్నాడు.

**దావీదు చనిపోకముందు కుమారుడైన సొలొమోనుకు ఇచ్చినటువంటి ఆజ్ఞ:**

**1. 1రాజు 2:5,6** అయితే సెరూయా కుమారుడైన యోవాబు నాకు చేసినదానిని, ఇశ్రాయేలు సేనాధిపతులగు నేరు కుమారుడైన అబ్నేరు యెతెరు కుమారుడైన అమాశాయను వారిద్దరికి అతడు చేసినదానిని నీ వెరుగుదువు; అతడు వారిని చంపి యుద్ధసమయమందైనట్లుగా సమాధానకాలమందు రక్తము చిందించి దానిని తన నడికట్టుమీదను తన పాదరక్షల మీదను పడజేసెను. నీకు తోచినట్లు అతనికి చేయవచ్చును గాని అతని నెరసిన తలవెంద్రుకలను సమాధికి నెమ్మదిగా దిగనియ్యవద్దు.

**నెరవేర్పు:**

**సొలొమోను నెరవేర్చుట:**

**1రాజు 2:29-34** అందుకు రాజు ఇట్లనెను - అతడు నీతో చెప్పినట్లుగా చేయుము; అతడు ధారపోసిన నిరపరాధుల రక్తమును నామట్టుకును నా తండ్రి కుటుంబికులమట్టుకును పరిహారము చేయుటకై అతని చంపి పాతిపెట్టుము.

2. 1 రాజు 2:8,9 మరియు బెన్యామీనీయుడైన గెరా కుమారుడును బహూరీము ఊరివాడునైన షిమీ నీయొద్దనున్నాడు; నేను మహనయీమునకు వెళ్లుచుండగా అతడు నన్ను శపించెను. నన్ను ఎదుర్కొనుటకై అతడు యొర్దాను నదియొద్దకు దిగి రాగా - యెహోవాతోడు కత్తి చేత నేను నిన్ను చంపనని ప్రమాణము చేసితిని. వానిని నిర్దోషిగా ఎంచవద్దు; నీవు సుబుద్ధిగలవాడవు గనుక వానినేమి చేయవలెనో అది నీకు తెలియును; వాని నెరసిన తల వెంట్రుకలు రక్తముతో సమాధికి దిగజేయుము.

**నెరవేర్పు:**

**1రాజు 2:36-46**

**యెహోవా దేవుడు క్షమించే దేవుడు:**

**నెహె 9:17** వారు విధేయులగుటకు మనస్సు లేనివారై తమ మధ్య నీవు చేసిన అద్భుతములను జ్ఞాపకము చేసికొనక తమ మనస్సును కఠినపరచుకొని, తాముండి వచ్చిన దాస్యపుదేశమునకు తిరిగి వెళ్లుటకు ఒక అధికారిని కోరుకొని నీ మీద తిరుగుబాటు చేసిరి. అయితే **నీవు క్షమించుటకు సిద్ధమైన దేవుడవును,** దయావాత్సల్యతలు గలవాడవును, దీర్ఘాశాంతమును బహు కృపయు గలవాడవునై యుండి వారిని విసర్జింపలేదు.

**కీర్తన 103:3** ఆయన **నీ దోషములన్నిటిని క్షమించువాడు** నీ సంకటములన్నిటిని కుదుర్చువాడు.

**కీర్తన 130:4** అయినను జనులు నీయందు భయభక్తులు నిలుపునట్లు **నీయొద్ద క్షమాపణ దొరుకును.**

**యెషయా 55:7** భక్తిహీనులు తమ మార్గమును విడువవలెను. దుష్టులు తమ తలంపులను మానవలెను. వారు యెహోవావైపు తిరిగినయెడల ఆయన వారి యందు జాలిపడును. వారు మన దేవునివైపు తిరిగియెడల **ఆయన బహుగా క్షమించును.**

**దాని 9:9** మేము మా దేవుడైన యెహోవాకు విరోధముగా తిరుగుబాటు చేసితివిు; అయితే **ఆయన కృపాక్షమాపణలుగల దేవుడైయున్నాడు.**

**మీకా 7:18** తన స్వాస్థ్యములో శేషించినవారి దోషమును పరిహరించి, **వారు చేసిన అతిక్రమముల విషయమై వారిని క్షమించు దేవుడవైన నీతో సముడైన దేవుడున్నాడా?** ఆయన కనికరము చూపుటయందు సంతోషించువాడు గనుక నిరంతరము కోపముంచడు.

**క్షమాపణ లేని పాపము:**

**1.నిరపరాధులను చంపుట, చంపుటకై లంచము పుచ్చుకొనుట, చెరుపుటకై లంచము పుచ్చుకొనుట**

**ద్వితి 27:25** - నిర్దోషికి ప్రాణహాని చేయుటకు లంచము పుచ్చుకొనువాడు శాపగ్రస్తుడని చెప్పగా ప్రజలందరు- ఆమేన్ అనవలెను.

**2. పరిశుద్ధాత్మకు విరోధముగా దూషణ:**

**మార్కు 3:28,29** సమస్త పాపములును మనుష్యులు చేయు దూషణలన్నియు వారికి క్షమింపబడును గాని. పరిశుద్ధాత్మ విషయము దూషణచేయువాడెప్పుడును క్షమాపణ పొందక నిత్యపాపము చేసినవాడై యుండునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాననెను.

**3. ప్రభువు యొక్క ఆత్మను శోధించుట:**

**అపో.కా 5:9-10**

అందుకు పేతురు- ప్రభువుయొక్క ఆత్మను శోధించుటకు మీరెందుకు ఏకీభవించితిరి? ఇదిగో నీ పెనిమిటిని పాతిపెట్టిన వారి పాదములు వాకిటనే యున్నవి; వారు నిన్నును మోసికొని పోవుదురని ఆమెతో చెప్పెను.
వెంటనే ఆమె అతని పాదములయొద్ద పడి ప్రాణము విడిచెను. ఆ పడుచువారు, లోపలికి వచ్చి, ఆమె చనిపోయినది చూచి, ఆమెను మోసికొనిపోయి, ఆమె పెనిమిటియొద్ద పాతిపెట్టిరి.

**ముగింపు:-**

నిరపరాధులను, నీతిమంతులను, నిరాయుధులును చంపే వారిని క్షమించటానికి యెహోవాకు మనస్సుండదు. పరిశుద్ధాత్మకు విరోధంగా మాటలాడిన, దూషించిన, శోధించిన క్షమాపణ లేదు. ఆయన దీర్ఘశాంతము గలవాడు. ఎంతో ఓర్చుకుంటాడు, నొచ్చుకుంటాడు, పశ్చాత్తాపపడతాడు. మనము మారకుండా అతిక్రమములు చేస్తూనే ఉంటే చివరిలో శిక్ష వేస్తాడు.

సొదొమ గొమొఱ్ఱాలో 10 మంది నీతిమంతులుంటే సొదొమ గొమొఱ్ఱాలను శిక్షించనని దేవునికి అక్కడ 5 మంది కూడా దొరకలేదు. అందుకే అగ్ని గంధకాలతో ఆ పట్టణాలను నాశనం చేశారు.

అందుకే దేవుని తీర్పు ఉంది. మరచిపోకండి. రాకడ, తీర్పు, పరలోకం, నరకం మరచిపోకండి. దేవుడు ఇచ్చిన క్షమాపణను పోగొట్టుకొనకండి. ఆలాగున దేవుడు ఇచ్చిన రక్షణను నిర్లక్ష్యం చేయక పాప జీవితాన్ని విడిచి, పరిశుద్ధ జీవితంలోకి రండి.

దైవాశీస్సులు.

**ఆమేన్. ఆమేన్. ఆమేన్**